# గూడూరు శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి






గురువారం 25 జూన్ 2026 పేజీలు : 8

# జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి


### ఎంపీ సురేష్ షెట్కర్

### అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి ఎంపీ రఘునందన్ రావు



**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 24:-**

ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ సురేష్ షెట్కర్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుతో కలిసి కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, - మిగతా3లో




### ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై

# రాజకీయ రాద్ధాంతం

**అందోలు, జూన్24, (ప్రజాజ్యోతి):**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసింది. ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు చేపడుతున్న ఈ ప్రక్రియపై కొన్ని రాజకీయ పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, మరికొన్ని పార్టీలు దీనిని ఎన్నికల సంస్కరణల్లో కీలక అడుగుగా అభివర్ణిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సాధారణ ఓటర్లలో కూడా పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో ఈ ప్రక్రియ ప్రారంభం కావడంతో రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, - మిగతా3లో

### వేణుమాధవ్ చేరికతో తెలంగాణ రక్షణ సేన

# మరింత బలోపేతం

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా ప్రజా ఉద్యమాల నాయకుడు, మాజీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెమలికొండ వేణుమాధవ్ బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ప్రజా - మిగతా3లో



# పల్స్ పోలియోను విజయవంతం చేయండి



# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై

# రాజకీయ రాద్ధాంతం

-మొదటిపేజీ తరువాయి

ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి. ఒకవైపు ఓట్ల తొలగింపుపై ఆందోళనలు వ్యక్తమవుతుండగా, మరోవైపు ఎన్నికల సంఘం మాత్రం అర్హులైన ఒక్క ఓటరి హక్కుకూ భంగం కలగకుండా ప్రక్రియను నిర్వహిస్తామని స్పష్టం చేస్తోంది.

**తెలంగాణలో సర్ షెడ్యూల్ ఇదే**

ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు (బిఎల్ ఓ లు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారు. జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించనున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, కొత్త ఓటర్ల నమోదు, సవరణల కోసం దరఖాస్తులు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 28 వరకు విచారణలు, పరిష్కార ప్రక్రియ కొనసాగి అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.

**'సర్' అంటే ఏమిటి?**

ఓటర్ల జాబితాలో మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు నమోదు చేసుకున్నవారిని గుర్తించడం, అదే సమయంలో అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఇంటింటి సర్వే ద్వారా వివరాలు సేకరించి ఓటర్ల జాబితాను నవీకరిస్తారు.

**ఎందుకు వివాదం?**

ఈ ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లు తొలగించే అవకాశం ఉందని కొన్ని రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా పేదలు, వలస కూలీలు, వృద్ధులు, దివ్యాంగులు, అద్దె ఇళ్లలో నివసించే ప్రజలు నష్టపోతారనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ఎన్నికల సంఘం మాత్రం చట్టబద్ధ ప్రక్రియ ద్వారానే మార్పులు జరుగుతాయని, ఎవరి పేరు తొలగించినా ముందుగా విచారణ, నోటీసు వంటి నిబంధనలు పాటిస్తామని చెబుతోంది.

**ప్రజల్లో ఉన్న ప్రధాన అనుమానాలు**

ఇంటి వద్ద లేని సమయంలో బిఎల్ఓ వస్తే పేరు తొలగిస్తారా?

ఆధార్ లేకపోతే ఓటు హక్కు పోతుందా?

తమకు తెలియకుండా జాబితా నుంచి తొలగిస్తారా?

అభ్యంతరం చెప్పేందుకు అవకాశం ఉంటుందా?

వలస కార్మికులు, విద్యార్థుల పరిస్థితి ఏమిటి?

ఇలాంటి ప్రశ్నలు ప్రజల్లో విస్తృతంగా వినిపిస్తున్నాయి.

ప్రజలు తప్పనిసరిగా చేయాల్సినవి

బిఎల్ఓ ఇంటికి వచ్చినప్పుడు పూర్తి సహకారం అందించాలి.

తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవాలి.

ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత వివరాలు సరిచూసుకోవాలి. పేరు లేకుంటే వెంటనే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. తప్పులు ఉంటే ఫారం-8 ద్వారా సవరణ కోరాలి.

గడువులోపు అభ్యంతరాలు సమర్పించాలి. ఎన్నికల సంఘం తీసుకోవాల్సిన చర్యలుగ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

ప్రతి తొలగింపుకు కారణాలను స్పష్టంగా వెల్లడించాలి.

ముందస్తు నోటీసులు జారీ చేయాలి.వృద్ధులు, దివ్యాంగులు, వలస కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి.

రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో పారదర్శకత పెంచాలి.

**ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు. అందువల్ల 'సర్' ప్రక్రియను రాజకీయ వివాదాల కోణంలో కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే చర్యగా చూడాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో వ్యవహరించడం, రాజకీయ పార్టీలు ప్రజల్లో అపోహలు కాకుండా అవగాహన కల్పించడం, ప్రజలు తమ ఓటు హక్కు విషయంలో అప్రమత్తంగా ఉండడం అత్యవసరం.

ఓటర్ల జాబితాలో పేరు ఉందో లేదో ఎన్నికల సమయంలో కాకుండా ఇప్పుడే తనిఖీ చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. 'సర్' ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం ద్వారా మాత్రమే తమ ఓటు హక్కును పరిరక్షించుకోవచ్చు. ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీలు, ప్రజలు కలిసి పనిచేస్తే పారదర్శకమైన, విశ్వసనీయమైన ఓటర్ల జాబితా రూపుదిద్దుకోగలదు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో వెలుగులు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, జూన్ 24( ప్రజా జ్యోతి న్యూస్)** పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి అన్నారు. మొగడంపల్లి మండలం లోని ఇప్పేపల్లి గ్రామానికి చెందిన నరేష్, మన్నా పూర్ గ్రామానికి చెందిన రేణుక నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు. లకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి, వారితో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా డా.ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ... ఏళ్ల తరబడి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా స్థిరమైన నివాసం కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని స్పష్టం చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు అత్యంత వేగంగా కొనసాగుతున్నాయని, అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ముబీన్, మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుండారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్‌రెడ్డి, మొగడంపల్లి మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్, సర్పంచులు రుక్కి బాయి హరిసింగ్, బ్రహ్మానంద రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అశ్విన్‌పాటిల్, ఎస్టీ సెల్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బాణోత్ రాజు నాయక్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు..

**టికెట్ రాలేదని నిరాశపడొద్దు: బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్**



**జహీరాబాద్, జూన్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికలలో టికెట్ ఆశించి భంగపడ్డ పలువురు ఆశావహులను, పార్టీ శ్రేణులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామా రవికిరణ్ దంపతులు స్వయంగా వారి ఇంటికి వెళ్లి కలిసి వారితో మాట్లాడారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 10 ,11 వ వార్డు నాయకుల ఇంటికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా నామ రవికిరణ్ మాట్లాడుతూ.. ఏ పార్టీకైనా కార్యకర్తలే అసలైన పట్టుకొమ్మ లని, కార్యకర్తలు లేకుండా పార్టీకి మనుగడ లేదని స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ సమీకరణాల వల్ల, నాయకుల తప్పిదాల వల్ల అర్హులై కొందరికి టికెట్లు దక్కకపోవచ్చని, అంతమాత్రాన ఎవరూ అధైర్యపడవద్దని ఆయన భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు కష్టపడిన ప్రతి ఒక్కరికీ సముచిత అవకాశా లు కల్పిస్తామని స్పష్టం చేశారు. నాయకుల మధ్య ఉండే వ్యక్తిగత విభేదాలు, వ్యక్తుల మీద ఉన్న కోపాన్ని పార్టీ మీద చూపించవద్దని ఆయన శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం రాని వారు మానసికంగా ఎంత బాధపడతారో తమకు తెలుసునని, అందుకే వారిని నేరుగా కలిసి ధైర్యం చెబుతున్నానని అన్నారు. నిబద్ధత గల కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కునే బాధ్యత స్థానిక నాయకత్వంపై ఉందని, కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తే దాని ప్రభావం పార్టీపై ఉంటుందని నామా రవికిరణ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. మాజీ జిల్లా జాగృతి అధ్యక్షురాలు అనుషమ్మ ముదిరాజ్, మాజీ సర్పంచ్ వారికి గుర్తింపు వచ్చేలా సిరాజ్, టేక్మాల్ గణేష్, ఇస్మాయిల్, నజీర్ బాబు పార్టీ బలోపేతం కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. భవిష్యత్తులో వీరికి పదవులు వచ్చేలా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నామ ప్రవంతి, పాండు ముదిరాజ్, నరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వేణుమాధవ్ చేరికతో తెలంగాణ రక్షణ సేన మరింత బలోపేతం: కవిత

-మొదటిపేజీ తరువాయి

సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా వేణుమాధవ్‌కు మంచి గుర్తింపు ఉందని అన్నారు. ఆయన చేరికతో సంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ హక్కులు, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పార్టీ చేపట్టే ఉద్యమాల్లో వేణుమాధవ్ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా వారి కుటుంబం సామాజిక సేవలో ఉన్నదని గుర్తు చేశారు అనంతరం వేణుమాధవ్ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజా సమస్యల పరిష్కారం మరియు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కవిత నాయకత్వంపై విశ్వాసంతో తెలంగాణ రక్షణ సేనలో చేరినట్లు తెలిపారు. తెలంగాణ లో ఆంధ్ర భావజాల పార్టీలకు తావు లేదని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా ప్రజల సమస్యలను పార్టీ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు రవి చంద్ర, సయ్యద్ ఇస్మాయిల్, అర్చన సేనాపతి, జిల్లా ప్రతినిధులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాలయ్య, మురళి కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, శివశంకర్, బస్వరాజ్, ప్రభాకర్ రెడ్డి, బెస్త రాము, నర్సింహా, నందు, యశ్వంత్, రాము, సాయి కార్యకర్తలు మరియు వేణుమాధవ్ అనుచరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి కల సాకారం..

## లబ్ధిదారురాలి గృహ ప్రవేశానికి కాంగ్రెస్ నేతల హాజరు





**అందోలు, జూన్ 24, (ప్రజాజ్యోతి):** ప్రజా పాలనలో పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మంజూరైన ఇంటిలో లబ్ధిదారురాలు బాణాపురం శోభ-మాణిక్యం దంపతులు గృహ ప్రవేశం చేశారు. సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల పరిధిలోని పలువట్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ జోషి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువట్ల సర్పంచ్ రాణి మైపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కచూరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి తదితరులతో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ మార్కెట్ వైస్ చైర్మన్ ఈశ్వరయ్య, నాయకులు వినోద్ గౌడ్, సంగమేశ్వర్, ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, గృహహీనులకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. లబ్ధిదారులు శోభ-మాణిక్యం దంపతులు మాట్లాడుతూ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సహకారంతో సొంత ఇంటిని నిర్మించుకుని గృహ ప్రవేశం చేయడం జీవితంలో మరపురాని ఘట్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బసవరాజు, రాజిరెడ్డి, వీరారెడ్డి, శివశంకర్, నాగరాజ్, కళ్యాణ్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి యాదవ్, వినోద్ గౌడ్, సంగమేశ్వర్, ప్రశాంత్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మీ సేవలో కాగితం రసీదు విధానం రద్దు

**-ఇకపై ఎస్.ఎం.ఎస్ ద్వారానే రసీదు అందజేత**

**-- ఈడీఎం ఉదయ్ కుమార్**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 24:** మీ సేవ కేంద్రాల్లో అందిస్తున్న సేవలకు సంబంధించి దరఖాస్తుదారులకు ఇప్పటి వరకు అందజేస్తున్న కాగితం రసీదుల విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసినట్లు ఈడీఎం ఉదయ్ కుమార్ అన్నారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..19 జూన్ 2026 నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. ఇకపై మీ సేవలో ఏదైనా సేవ కోసం దరఖాస్తు చేసిన వెంటనే దరఖాస్తుదారుడి మొబైల్ నంబర్‌కు ఎస్.ఎం.ఎస్ పంపబడుతుందని, ఆ సందేశంలో దరఖాస్తు వివరాలతో పాటు రసీదును వీక్షించేందుకు, డౌన్‌లోడ్ చేసుకునేందుకు మరియు అవసరమైతే ప్రింట్ తీసుకునేందుకు ప్రత్యేక లింక్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మీ సేవ ఆపరేటర్లు దరఖాస్తుదారుల పేరు, చిరునామా, మొబైల్ నంబర్ వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. కాగితం రసీదులు ఇకపై ఇవ్వకుండా, ఎస్.ఎం.ఎస్ ద్వారా అందిన రసీదును ప్రజలకు వివరించాలని తెలిపారు. సేవ పూర్తయ్యే వరకు దరఖాస్తుదారులు తమ మొబైల్ నంబర్‌ను యాక్టివ్‌గా ఉంచుకోవాలని సూచించారు. ఏదైనా కారణంగా ఎస్.ఎం.ఎస్ అందకపోతే మీ సేవ సిస్టంలో ఉన్న "రీసెంట్ ఎస్.ఎం.ఎస్" సౌకర్యాన్ని ఉపయోగించి మళ్లీ పంపే అవకాశం ఉందన్నారు. అలాగే ఎస్.ఎం.ఎస్ లోని లింక్ ద్వారా రసీదును డౌన్‌లోడ్ చేసుకునేందుకు ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆపరేటర్లకు సూచించారు. 19 జూన్ 2026 తర్వాత కూడా ఎవరైనా కాగితం రసీదులు జారీ చేస్తే ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించినట్లుగా పరిగణించి సంబంధిత వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తమ మొబైల్ నంబర్లను సక్రమంగా నమోదు చేసుకుని ఎస్.ఎం.ఎస్ ద్వారా అందే రసీదులను వినియోగించుకోవాలని కోరారు.

## మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు




**జహీరాబాద్, జూన్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ణ×ూనాూ (జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ) సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు, ఇతర అధికారులు హాజరయ్యారు. సమావేశంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల వివిధ అభివృద్ధి పథకాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమృత్ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులనువేగవంతం చేయాలని సూచించారు. జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ కార్యా లయాలు, కొత్తగా నిర్మించిన గృహాలలో సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. జహీరాబాద్, కోహీర్ మున్సిపాలిటీలలో బోర్‌వెల్‌ల నిర్వహణ, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించా లని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం లో మురుగు నీటి నిల్వలు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కోహీర్ మున్సిపాలిటీలో సిబ్బంది కొరతను వెంటనే భర్తీ చేసి, ప్రజా సేవలను మరింత మెరుగు పరచాలని కోరారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయా ల సమస్య లను ప్రాధాన్యతగా పరిష్కరించా లని కోర్యారు. సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సమన్వయంతో పనిచేసి ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజ నాలు అందేలా చూడాలని అన్నారు.అభివృద్ధి పనుల అమలులో నాణ్యతా ప్రమాణాలు పాటించి, నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించి, పారదర్శక పాలన అందించాలని సూచించారు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చైర్మన్ మఠం బిక్షపతి



**అందోలు, జూన్ 24 (ప్రజాజ్యోతి):** పుల్కల్ మండలం తడ్దాన్ పల్లి గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి మాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పోచమ్మ తల్లి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కోరుతూ ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంచందర్, మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య, భానుచందర్, మహేష్ గౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సమగ్ర సవరణలో

# ప్రతి ఓటరు భాగస్వామి కావాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

జూన్ 25 నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)–2026 ప్రారంభం

**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 24:–** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్)–2026 కార్యక్రమం జూన్ 25, 2026 నుంచి జిల్లాలో ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడం, ఓటరు జాబితాలోని తప్పులను సరిదిద్దడం, మార్పులు, చేర్పులు, తొలగింపులను పారదర్శకంగా నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24, 2026 వరకు జిల్లాలో ఇంటింటి సర్వే (ఎన్యూమరేషన్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (డిఎల్ఓలు) ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని, ప్రజలు వారికి అవసరమైన సమాచారం అందించి సహకరించాలని కోరారు.

**ఎస్ ఐ ఆర్–2026 కార్యక్రమ షెడ్యూల్**

ఇంటింటి సర్వే / ఎన్యూమరేషన్: జూన్ 25 నుంచి జూలై 24, 2026 వరకు

ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ: జూలై 31, 2026

క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ: జూలై 31 నుంచి ఆగస్టు 30, 2026 వరకు

క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం: సెప్టెంబర్ 28, 2026 వరకు

తుది ఓటరు జాబితా ప్రచురణ: అక్టోబర్ 1, 2026

జిల్లాలోని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, దానిని ఖచ్చితంగా రూపొందించడంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ బూత్ స్థాయి అధికారులకు అవసరమైన వివరాలు అందించాలని కోరారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి

## ఎంపీ సురేష్ షెట్కర్

-మొదటిపేజీ తరువాయి

సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించారు. సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపడుతున్న పనుల్లో జాప్యాన్ని నివారించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అమృత్ పథకం కింద కొనసాగుతున్న పనులను వేగవంతం చేయడంతో పాటు కొత్తగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీకి అవసరమైన తాగునీటి కనెక్షన్ల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

రోడ్లు మరియు భవనాల శాఖ, జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనుల్లో ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. పీఎం స్వనిధి పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.

వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేసి, డ్రోన్ సాంకేతికత వినియోగంపై అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు డ్రోన్లు అందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద చెరువుల సుందరీకరణ పనులను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు నారింజవాగు సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులను పారదర్శకంగా, సమర్థవంతంగా వినియోగిస్తూ అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని సూచించారు.

ముత్తంగి నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు జాతీయ రహదారి పనులు ఆలస్యం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను ఆదేశించారు. పెద్దాపూర్ రోడ్డు పనులు పెండింగ్‌లో ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి––పటాన్‌చెరు మార్గంలో అవసరమైన రహదారి అభివృద్ధి పనులకు సీఆర్ఎఫ్ కింద ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు.

పీఎం కుసుం, పీఎం సూర్యఘర్ యోజన పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి రైతులు, ప్రజలు సౌర విద్యుత్ వినియోగం వైపు ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టరేట్ భవనంలో కూడా సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు.

జిల్లాకు మంజూరైన 12 ఆహార ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. సంగారెడ్డి– పటాన్చెరు రింగ్ రోడ్డు పరిసర ప్రాంతంలో ఆధునిక చేపల మార్కెట్ ఏర్పాటు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి జిల్లా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తండాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కార్యాలయాలు, నివాస మరియు వాణిజ్య భవనాలలో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ వ్యవస్థల ఏర్పాటుపై విస్తృత అవగాహన కల్పించి ప్రోత్సహిస్తామని చెప్పారు.

ఈ సమావేశంలో డీఆర్‌డీఓ జ్యోతి, జిల్లా స్థాయి అధికారులు, జాతీయ రహదారుల సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, దిశా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'దిశ' సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 24:** సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, పాండు నాయక్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు నియోజకవర్గంలోని ప్రతి అర్హ లబ్ధిదారునికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాలన్నారు. సమావేశంలో నియోజకవర్గంలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, విద్యుత్ సేవలు మరియు ఇతర మౌలిక సదుపాయాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలిస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నిధుల సద్వినియోగం జరిగేలా చూడాలని, నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉల్వల శ్రీనివాస్ కుమారుల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న బిక్షపతి



**అందోలు, జూన్ 24, (ప్రజాజ్యోతి):** జోగిపేట ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉల్వల శ్రీనివాస్ కుమారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి, జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చిన్నారులను ఆశీర్వదించి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మిత్రులు, బంధువులు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# ఖేడ్ జెడ్పీహెచ్ఎస్‌కు రూ.5 లక్షల విలువైన 10 ల్యాప్‌టాప్‌లు అందజేత







**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 24:** హైదరాబాద్‌లోని అంనెట్ డిజిటల్ సాఫ్ట్‌వేర్ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఈ ల్యాప్‌టాప్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మథ కిషోర్, ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్ ఆచార్యలకు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సీఈవో కృష్ణారెడ్డి, సీనియర్ డైరెక్టర్ వల్లి సూర్యదేవర, హర్షిత్ సక్సేనా, అఖిలాష్, మల్లేశ్వరి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కంప్యూటర్ విద్యను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన అంనెట్ డిజిటల్ సాఫ్ట్‌వేర్ సంస్థ నారాయణఖేడ్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రూ.5 లక్షల విలువైన 10 ల్యాప్‌టాప్‌లను అందజేయడం జరిగిందన్నారు. నారాయణఖేడ్ ప్రభుత్వ పాఠశాలలో సుమారు 900 మంది విద్యార్థులు విద్యనభ్యసించడం అభినందనీయమన్నారు. అలాంటి పాఠశాలకు తమవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యుడు చంద్రశేఖర్ ఆచార్య అభ్యర్థన మేరకు అంనెట్ డిజిటల్ సాఫ్ట్‌వేర్ సంస్థ సహకారంతో ఈ ల్యాప్‌టాప్‌లను అందజేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ సాంకేతిక వనరులను సద్వినియోగం చేసుకొని కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని సంస్థ ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంనెట్ డిజిటల్ సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిధులు కృష్ణారెడ్డి, వల్లి సూర్యదేవర, హర్షిత్ సక్సేనా, అఖిలాష్, మల్లేశ్వరి, లయన్స్ క్లబ్ సభ్యులు నాగరాజు, అరుణ, మాధవి సూర్య, ఉపాధ్యాయులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తన జీతం.. పేదవారి జీవితాల బాగుకోసమే..

తల్లిదండ్రులు లేని ఇద్దరు విద్యార్థులకు అండగా అనంత్ రెడ్డి.

రూ.30 వేల ఆర్థిక సాయం అందజేత.

గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి తనకు వచ్చే నెల జీతం (గౌరవ వేతనం) మీ పేద కుటుంబ విద్యార్థుల చదువు కోసం 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ప్రజాప్రతినిధులు ప్రజాసేవకు అంకితమైతే సమాజంలో ఎంతటి మార్పు తీసుకురాగలరో నిరూపించారు. తనకు వచ్చే గౌరవ వేతనాన్ని వ్యక్తిగత అవసరాలకు కాకుండా నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు కోసం వినియోగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన శృతి, శాంసన్ అనే ఇద్దరు విద్యార్థులు తల్లిదండ్రులు మల్లేష్, సునీత మృతి చెందడంతో తాత నర్సయ్య, అమ్మమ్మ మాణెమ్మల సంరక్షణలో జీవిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారి చదువులు మధ్యలోనే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి మానవత్వంతో స్పందించి, తన గౌరవ వేతనం నుంచి రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని ఇద్దరు విద్యార్థుల చదువుల కోసం అందజేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ, "నా పదవీకాలంలో నాకు వచ్చే గౌరవ వేతనం మొత్తాన్ని నిరుపేద, అనాథ విద్యార్థుల విద్యాభివృద్ధికే వినియోగిస్తాను" అని ప్రకటించారు. ఆయన నిర్ణయం ప్రజాప్రతినిధుల్లో సామాజిక బాధ్యతను గుర్తుచేస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది. తమ చదువులకు అండగా నిలిచిన సర్పంచ్‌కు విద్యార్థులు శృతి, శాంసన్, వారి తాత నర్సయ్య, అమ్మమ్మ మాణెమ్మ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కొండాపూర్‌లో కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగయ్య పెద్ద కుమారుడు క్రాంతి అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. క్రాంతి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, తీవ్ర శోకసంద్రంలో ఉన్న నాగయ్య గారిని ఓదార్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం క్రాంతి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ క్రాంతి మరణ వార్త మాకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు.అలాగే నందికంది గ్రామంలో ఎమ్మెల్యే గురువైన రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామచంద్రయ్య పరమపదించిన నేపథ్యంలో, వారి అంత్యక్రియల్లో కూడా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ సర్పంచ్ అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రుక్ముద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు విట్టల్, గోవర్ధన్ రెడ్డి, పరమానందం, శ్యామ్ రావు, సర్పంచ్ సతీష్, సత్యానందం, మహేష్, సర్పంచ్ మోహన్ గౌడ్, జగదీశ్వర్, శేఖర్, ఆంజనేయులు తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఒలింపిక్ డే రన్ దోహదం చేస్తుంది: ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మైదానంలో నిర్వహించిన 40వ అంతర్జాతీయ ఒలింపిక్ డే రన్ కార్యక్రమాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఒలింపిక్ టార్చ్ వెలిగించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడలను జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఒలింపిక్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని, క్రీడా రంగంలో మరింత మంది యువత రాణించాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ మైదానం నుంచి ఐబీ వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు హరికిషన్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ జగన్, సంయుక్త కార్యదర్శులు వెంకటేశం, జేశ్వంత్ గౌడ్, పీఈటీ సంఘం బాధ్యులు షర్ఫుద్దీన్, సుభాష్ గౌడ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి



సంగారెడ్డి ప్రజా జ్యోతి:సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని తక్షణమే ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు లేఖ రాశారు.

లేఖను ఈరోజు జరిగిన దిశ మీటింగ్ లో అందజేశారు..

కేంద్ర ప్రభుత్వం 2024లో తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేసిన ఏడు కొత్త జవహర్ నవోదయ విద్యాలయాలలో ఒకటి సంగారెడ్డి జిల్లాకు కేటాయించబడిందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు విద్యాలయం ప్రారంభం కాలేదని, దీంతో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి మండలం , కంది మండలం, కొండాపూర్ మండలాల పరిధిలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, 2026-27 విద్యా సంవత్సరంలోనే విద్యాలయం ప్రారంభించేందుకు అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్‌ను కోరారు. జిల్లా విద్యార్థుల విద్యాభివృద్ధికి కోసం జవహర్ నవోదయ విద్యాలయం ఎంతో ఉపయోగకరమని, ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# స్టేషన్ల ఆవరణ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించిన డీఐజీ.





**విధి నిర్వహణలో నిబద్ధత, పనిపట్ల అంకితభావం, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించాలి : డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్.**

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్., డీఐజీ జహీరాబాద్ డీఎస్పీ కార్యాలయం, జోగిపేట సర్కిల్ కార్యాలయం, పుల్కల్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. డీఎస్పీ కార్యాలయ రికార్డులను పరిశీలిస్తూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచార, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో జరుగుతున్న వివిధ రకాల నేరాలను నియంత్రించడానికి ఎప్పటికప్పుడు సబ్ డివిజన్ పోలీసు అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని డీఎస్పీకి సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ కేసుల ఛేదనకు సబ్-డివిజన్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో జహీరాబాద్ పట్టణం ఒకటని, నిమ్జ్ రాకతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అదేవిధంగా ఆర్థిక నేరాలు పెరిగే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఆర్థిక నేరాలను అధిగమించడానికి అనుమానిత ప్రాంతాలలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహించి, అనుమానాస్పద వ్యక్తులను, వాహనాలను అదుపులోకి తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జహీరాబాద్ పట్టణం రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా ఇతర రాష్ట్రాల నుండి అక్రమ రవాణా జరిగే అవకాశం ఉందని, అక్రమ రవాణాకు వీలు లేకుండా చెక్‌పోస్టులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాలలో, అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్‌ల వద్ద సీసీ కెమెరాల నిఘాను కట్టుదిట్టం చేయాలని సూచించారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ., పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని తగిన పరిష్కారం చూపుతామనే భరోసా కల్పించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ప్రతి ఫైల్‌ను నిర్ణీత గడువులోగా సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలని, స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ హిస్టరీ షీటర్ల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పగలు, రాత్రి బీట్ విధుల్లో భాగంగా అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను పాపిలాన్ డివైస్ ద్వారా తనిఖీ చేసి పాత నేరస్తులను గుర్తించాలని సూచించారు. సీసీటీఎన్ఎస్--2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి అవగాహన పెంపొందించుకొని, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని నేరాల నియంత్రణలో సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ కోసం కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. నేరాల నివారణలో, జరిగిన నేరాలను ఛేదించడంలో కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, ఆయా గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు.ల అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధత, పనిపట్ల అంకితభావం, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డీఎస్పీ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్. ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీలలో డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్. వెంబడి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్., జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి మడుగును తలపిస్తున్న పాఠశాల ఆవరణ. మండలం కల్హేర్ బీబీపేట లో



**కల్హేర్, జూన్ 24:. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలం బీబీపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ వర్షపు నీటితో నీటి మడుగును తలపిస్తోంది. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పాఠశాల మైదానంలో పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయింది. పాఠశాల ఆవరణలో నీరు నిలవడంతో విద్యార్థులు తరగతి గదులకు వెళ్లడం, మైదానంలో సంచరించడం ఇబ్బందికరంగా మారే పరిస్థితి ఏర్పడింది. వర్షం కొనసాగితే విద్యార్థుల రాకపోకలకు మరింత ఆటంకం కలిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం కాకుండా లోతుగా ఉన్న పాఠశాల మైదానంలో మొరం పోసి ఎత్తు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే వర్షపు నీరు సులభంగా బయటకు వెళ్లేలా డ్రైనేజీ సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు.

## కల్హేర్‌లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: ఎస్ఐ రవి గౌడ్**



**కల్హేర్, జూన్ 24:. ప్రజా జ్యోతి.** యువతతో పాటు ప్రజలందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కల్హేర్ ఎస్ఐ రవి గౌడ్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం కల్హేర్ మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వ్యసనాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని అన్నారు. మాదకద్రవ్యాల బారిన పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ రవి గౌడ్ కోరారు.

## ప్రపంచ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పది: అనుపమ రెడ్డి. నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్.పి. సంజీవరెడ్డి సతీమణి



**కల్హేర్. 24.జూన్. ప్రజా జ్యోతి** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో బుధవారం ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "యాస్ వి బిగిన్ అవర్ యాక్టివిటీస్ ఇన్ ఇండియా" సదస్సులో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సతీమణి, సామాజిక కార్యకర్త పట్లోళ్ల అనుపమ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ నిర్మాణంలోనే కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలోనూ మహిళల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. మహిళలకు విద్య, ఉపాధి, నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అనుకూల వాతావరణం కల్పించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళల ప్రతిభకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అనుపమ రెడ్డి తెలిపారు.

# ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ అప్రమత్తం

సంగారెడ్డిలో జగ్గారెడ్డి అత్యవసర సమావేశం..
బీఎల్ఏలకు కీలక దిశానిర్దేశం

**సంగారెడ్డి (ప్రజాజ్యోతి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఈ క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన 282 మంది బీఎల్ఏలు, ఇంచార్జ్‌లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గతంలో కొన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలకు అనుకూలంగా ఉన్న ఓట్ల తొలగింపుతో బీజేపీకి అనుకూల ఫలితాలు వచ్చాయని ఆరోపించారు. అదే పరిస్థితి తెలంగాణలో పునరావృతం కాకుండా కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు జాగ్రత్తగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన విధంగానే ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శించిన ఆయన, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందన్నారు. ప్రజల తరపున రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి బీఎల్ఏ పూర్తి సమయం కేటాయించాలని సూచించారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందిస్తూ, వారి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. బీఎల్ఏలకు అందజేసిన గుర్తింపు కార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, వారి పనితీరు ఆధారంగానే పార్టీ గుర్తింపు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని తెలిపారు. "సర్" ప్రక్రియ పూర్తయ్యే వరకు వరుసగా నాలుగు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.




తదుపరి సమీక్ష సమావేశాన్ని జూలై 6న నిర్వహించి పరిస్థితులను లోతుగా చర్చిస్తామని చెప్పారు. ప్రతి సమావేశానికి బీఎల్ఏలు, ఇంచార్జ్‌లు, గెలిచిన, ఓడిన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల, పార్లమెంట్ ఇంచార్జ్ ప్రీతం, దయాకర్‌తో పాటు సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**ఓటర్ల జాబితా పరిరక్షణే లక్ష్యం**

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకంగా పరిగణిస్తోంది. ఓటర్ల జాబితాలో అర్హులైన వారి పేర్లు కొనసాగడం, అనర్హత పేరుతో తొలగింపులు జరగకుండా చూడడం, ప్రతి ఓటరుకి అవగాహన కల్పించడం వంటి అంశాలపై పార్టీ శ్రేణులకు జగ్గారెడ్డి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికలకు ముందే ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా కాంగ్రెస్ సంస్థాగతంగా మరింత బలోపేతం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తుంది..

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి

**జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్**



**మెదక్ (ప్రజాజ్యోతి )** జూన్ 24: పల్స్ పోలియోను విజయ వంతం చేయాలని జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్ అధికారులకు ఆదేశించా రు. బుధవారం మత శిశు సంరక్షణ దవాఖానలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ..మెదక్ జిల్లా లో ఈనెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి అని కోరారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు మొత్తం 75,496 మంది వీరికి 457 బూతులు ఏర్పాటు చేసి మొబైల్ టీంలు , ట్రాన్సిస్ట్ టీమ్స్, 872 ఏర్పాటు చేసి 1828 మంది ఏఎన్ఎమ్స్ ఆశాలు డాక్టర్లు విధులు నిర్వహించినట్లుగా చేయడం జరిగినది. 125 హైరిస్ ఏరియాను గుర్తించి అందులో 657 చిల్డ్రన్ లను గుర్తించడం జరిగినది. ఈ కార్యక్రమ మును అందరూ సద్వినియోగం చేసుకోవా లని ఒక్క పిల్లవాడు కూడా తప్పిపోకుండా 100% అందరూ పోలియో చుక్కలు వేయించుకోవా లని డిఎం హెచ్ ఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గూడూరు శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవం

# అంగరంగ వైభవంగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 24:** శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు, భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో మహాపూర్ణాహుతి,మహామంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గురుపీఠాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుపీఠం ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. యువత సనాతన ధర్మ విలువలను తెలుసుకొని ఆచరించాలని సూచించారు. ట్రస్ట్ ఫౌండర్,చైర్మన్ పెద్దగొని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ గురుభక్తి,సనాతన ధర్మ ప్రచారమే గురుపీఠం ప్రధాన లక్ష్యమని తెలిపారు. వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుపీఠం ట్రస్ట్ సభ్యులు పెద్దగోని సూర్యకుమార్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,రాజ్యం బిక్షపతి,మండల



బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజారమణ గౌడ్,గూడూరు గ్రామ సర్పంచ్ బ్యాగరి నర్సయ్య,శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, కొత్తపేట సర్పంచ్ కాంగ్రెస్ రాములు,ఉప సర్పంచ్ సారా శేఖర్ గౌడ్,పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

## ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలి.

**అల్లాదుర్గం జూన్ 24 (ప్రజాజ్యోతి)**



అల్లాదుర్గం. ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు వెంటనే వారి ఖాతాలో డబ్బులు వేయాలని అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు కంచరి బ్రహ్మం సంబంధిత అధికారులకు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల వద్ద నుండి ఇంకా తూకం చేయని వడ్లు వెంటనే తూకం చేయాలని, తూకం జరిగిన రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని పేర్కొన్నారు.. తూకం చేయని వడ్లు ఇంకా రోడ్లమీద వర్షానికి నాని చేతికి వచ్చిన పంట రైతు కళ్ళముందే నాశనం అవుతుంటే రైతు ఆవేదనలు ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని విమర్శించారు. అదేవిధంగా ఇప్పటికే వడ్లు తూకం జరిగిన రైతులకు ఆలస్యం చేయకుండా ఖాతాల్లోకి వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.